## 13

# అంత్య కాలంలో జరిగే సంభవాల గురించి క్రైస్తవులేమని నమ్ముచున్నారు

ఎప్పుడైతే 1945 సంవత్సరములో హిరోషిమా నాగసాకిపై ఆటంబాంబులు పడిందో అప్పటి నుండి ప్రపంచమంతా ఏ సమయంలో ఈ అణువిపత్తు భీవత్సాన్ని కలిగిస్తుందోనని ప్రాణలుగుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతుంది. ఈ భూగ్రహంపై కొనసాగుచున్న జీవాన్ని పూర్తిగా నాశనం చేసేశక్తి సామర్థ్యాలు మానవ కొటికున్నాయి. క్రైస్తవేతరులు అనబడేవారు మనం "చివరిదినాల్లో" వున్నామని నమ్ముచున్నారు. కొంతమంది సైంటిస్టులు, శాస్త్రవేతలు అంత్య ఘడియ "అనే వివాదాన్ని లేవదిశారు." ఇలా వారి వాదం, అంచనాలు సంవత్సారాలు దశబ్దాలుగా అలాగే దొర్లిపోయాయి. వాళ్లునిర్ణయించిన గడియారాల ముళ్లు మధ్య రాత్రి వద్ద అలాగే ఆగి యిప్పటికి అనేక దశాబ్దాలుగా ఆగి పోయాయి వారనుకున్నట్లు యుగాంతం, లోకాంతం కాలేదు. మానవ కోటి నాశనం కాలేదు సుమా! బైబిల్ కూడ "అంత్యదినాల్లో" మనం జీవిస్తున్నా మని చెబుతుంది, లోకం అంతమయ్యే సమయమాసన్న మైనదని చెబుతుంది. అప్పడేమి సంభవిస్తుంది?

ఈ అంత్యకాలంలో ఏమి సంభవిస్తుందా అంటూ అనేక అపోహాలు కల్గియున్నారు. మానవ కోటి అంతరించిందంటే ఈ గ్రహం కూడ అంతర్ధానమై పోతుందని కొందరు తలంచుచున్నారు, అంటే వాళ్ళ వుద్దేశమేమంటే, ఈ జీవితం తర్వాత మరేమి లేదని. వాళ్ళ దృక్పథమేమంటే, మనిషి చచ్చాడంటే యిక చచ్చిన కుక్కతో సమానం అని. కొందరేమో ఈ జీవితం తర్వాత మరో జీవితం వుందంటారు కాని అదెలా ఉంటుందో దాన్నెవరు ఆనందిస్తారో అనేదాన్నిచేప్పలేని స్థితిలో యున్నారు. ఉదాహరణకు కొంతమంది పరలోకం వుందని నమ్ముతారు. నరకం గురించి అదివుందని నమ్మరు విశ్వమానవ క్షేమమును కోరుచున్నాము అనే సమాజం వారు దేవుడు అందరిని రక్షిస్తాడు అన్న ఒక సిద్ధాంతాన్ని లేవనెత్తుచున్నారు. వెయ్యేళ్ల పరిపాలన ముందే జరుగుతుందని నమ్మే వాళ్లు క్రీస్తు ఈ లోకానికివచ్చి వెయేళ్లు పరిపాలిస్తాడని నమ్ముతారు. అంటే నిత్యత్వం, పరలోకం మరియు నరకం ప్రారంభానికి పూర్వం అని వారి అర్థం పరేటరీ అనే స్థలాన్ని గూర్చిన సిద్ధాంతం ఏమని చేబుతుందంటే, ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత అతని పాపాలకు శిక్ష అనుభవిస్తాడని ఆ తర్వాత పరలోకానికి వెళతాడని బోధిస్తుంది. ఆ పునర్ జన్మ గురించి నమ్మేవాళ్ళు నమ్మేదేమంటే, ఒకడు చనిపోయిం తర్వాత అతడు గాని అమెగాని తిరిగి మరో రూపంలో భూమిమీద కొస్తారు (లేదా మరో జీవి రూపంలో అని).

మరి "అంత్య సంభవాల" గురించి మనమేమి నమ్మాలి?[1] ఈ అంశం గురించి యింతకుమునుపు మనం చదివిన అంశాలను మనం కేవలం బైబిలు ఏమి బోధిస్తుందో దాన్నేనమ్మాలి. *క్రీస్తు వస్తాడని క్రైస్తవులు నమ్ముతారు, ఆయన వచ్చినప్పుడు చనిపోయిన వారు లేస్తారు, భూమి నాశనం చేయిబడుతుంది, అందరికి తీర్పు తీర్చబడుతుంది అప్పుడు*

*ఆత్మలు పరలోకంలో గాని నరకంలో గాని నిత్యత్వాన్ని గడుపుతారు.* ఈ విషయాల గురించి ఒక్కొక్కదాన్ని ఎంతో సూక్ష్మంగా విపులంగా పరిశీలిద్దాం.

### క్రీస్తు మరలా రాబోవుచున్నాడు

యేసు పరమునకు ఆరోహణమయ్యే సమయంలో ఇద్దరు దేవదూతలు, అపొస్తలులతో యిలా అన్నారు "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 1:11). పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> సహోదరులారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దుఃఖపడకుండు నిమిత్తము, నిద్రించుచున్నవారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టములేదు. యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతోకూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు ఆటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము కాబట్టి మీరు ఈ మాటల చేత ఒకనినొకడు ఆదరించుకొనుడి (1 థెస్సలొనీకయులకు 4:13–18).

క్రీస్తు త్వరలో రాబోవుచున్నాడు సుమా! క్రీస్తు రెండువ రాకడను గూర్చిన సిద్ధాంతం క్రైస్తవ విశ్వాసంలో అతి ప్రాముఖ్యమైన అంశము. యేసు యొక్క రెండవ రాకడ ఎలాగుంటుంది?

(1) *ఆయన మహిమా యుక్తముగా విజయోత్సాహంతో వస్తాడు* – "ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునండి ప్రభువు దిగివచ్చును" (1 థెస్సలోనీకయులకు 4:16). ఆయన ఎలా వస్తాడంటే, "తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండును" (మత్తయి 25:31; 24:30 చూడుము).

(2) *ఆయన బాహాటంగా విశ్వదర్శనంగా అరుదెంచును.* ఆయన అనుచరులు ఆయనెలా పరలోకానికి ఎత్తబడినాడో అదే విధంగా పరలోకంనుండి తిరిగి రావడం ప్రజలంతా చూస్తారు (అపొస్తలుల కార్యములు 1:11). యోహాను యిలా వ్రాస్తున్నాడు, "ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ముకొట్టుకొందరు; అవును ఆమేన్" (ప్రకటన 1:7). యేసు యిలా చెప్పినాడు, "అప్పుడు సమత్త జనములు ఆయనయెదుట పోగుచేయబడుదురు" (మత్తయి 25:32).

(3) *ఆయన అకస్మాత్తుగా వస్తాడు.* ఆయన "రాత్రి వేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును" (1 థెస్సలొనీకయులకు 5:2; 2 పేతురు

3:10; మత్తయి 24:42, 44 చూడుము). క్రీస్తు ఎప్పుడు వస్తాడు అనే సంగతి కనుక్కొడానికి ప్రవచించడానికి తరతరాలుగా ప్రజలు శత విధాలా తంటాలు పడుతున్నారు. అలాంటి ప్రవచనాలన్ని వీగిపోయాయి, ఇక ముందు కూడ అవన్ని విఫలమవుతాయి. ఎందుకంటే, యేసు యిలా చెప్పాడు కాబట్టి, "అయితే ఆ దిమును గూర్చియు ఆ గడియనుగూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" (మత్తయి 24:36).

## యెప్పుడైతే క్రీస్తు వస్తాడో, మృతులైనవారు లేస్తారు

కొరింథీయులకు పౌలు యిలా వ్రాస్తున్నాడు, "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము" (1 కొరింథీయులకు 15:51, 52). థెస్సలొనీయులకు కూడ యిలా వ్రాయబడింది, "ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునండి ప్రభువు దిగివచ్చును క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు" (1 థెస్సలొనీకయులకు 4:16).

"క్రీస్తునందు మృతులైన" వారిని సాధారణంగా మరణించిన వారి పునరుత్థానంనుండి వేరుచేయిడానికి ఎక్కువ కాలం పడుతుంది అన్న తప్పుడు అభిప్రాయన్ని మన మనస్సుల్లోకి రానివ్వకూడదు. దీనికి మారుగా యేసు ఒక విషయాన్ని సవివరంగా చెప్పిందేమంటే, వారు ఒక్కే సమయంలోనే పునరుత్థానం పొందుతారని స్పష్టంచేశాడు. ఆయనిలా అన్నాడు, "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29).

## క్రీస్తు వచ్చినప్పుడు లోకం నాశనం అవుతుంది

పేతురు యిలా వ్రాస్తున్నాడు, "అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును, ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తన తోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను" (2 పేతురు 3:10, 12బి).

ఎవరైతే వేయ్యేళ్ళపరిపాలన ముందుగా వస్తుందని ఒప్పుకునేవారికి అనేక సమస్యలు కల్గుతాయి. యింకా ఈ క్రింద పేర్కొనబడినవి కూడ: (1) ఆయన రాజ్యము "ఈలోకసంబంధించినది" కాదని యేసు చెప్పినాడు (యోహాను 18:36). (2) యేసు యొక్క రాజ్యం మొదటి శతాబ్దంలో స్థాపించబడి ఉనికి కలిగియున్నది (మత్తయి16:18, 19; కొలొస్సయులకు 1:13, 14; ప్రకటన 1:5, 6; హెబ్రీయులకు 12:28). (3) యేసు మరల వచ్చినప్పుడు ప్రపంచము నాశనమవుతుంది (2 పేతురు 3:10); ఆయన ఈలోకంలో

వేయ్యేళ్ళ పరిపాలన చేయడు. ఎందుకంటే, ఈలోకం అంతరించిపోతుంది కాబట్టి (మత్తయి 24:35). అంటే యిప్పటివరకు మనం చెప్పకున్న ప్రకటన 20:1-7లోని మిల్లినియం (వేయ్యేళ్ళ పరిపాలన) కేవలం అలంకారికం మాత్రమే గాని అక్షరార్థం కాదు.[2]

## క్రీస్తు వచ్చినప్పుడు అందరికి తీర్పుతీర్చబడుతుంది

సాధారణ తీర్పును గురించి యేసు ప్రస్తావించినాడు:

> తన మహిమతో మనుష్యకమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు; గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి (మత్తయి 25:31, 32).

ఇంకా యితర వాక్యభాగములను చూస్తే అందరు గ్రంథాలు తెరువబడే రోజు దేవుని తీర్పును ఎదుర్కొన వలసిందే. వాక్యమిలావున్నది, "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీయులకు 9:27). ఒక రోజు ఏర్పాటు చేయబడియున్నది. గ్రంథాలు తెరువబడే రోజు ప్రభువు లోకానికి నీతి నిమిత్తమై తీర్పు తీర్చే రోజు - జీవించుచున్న వారికి మరియు మరణించిన వారికి - వారు శరీరంతో చేసిన పాపాలను బట్టి తీర్పు తీర్చబడుతుంది (యోహాను 12:48; అపొస్తలుల కార్యములు 17:30, 31; 2 కొరింథీయులకు 5:10; ప్రకటన 20:11-15).

తీర్పు దినము గురించిన అనేక ప్రశ్నలకు వాక్యం జవాబిస్తుంది:

ప్రశ్న: *ఈ తీర్పు ఎప్పుడు జరుగుతుంది?*
జవాబు: క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు.

ప్రశ్న: *ఎవరు తీర్పు తీర్చబడతారు?*
జవాబు: ప్రతివారు సుమా!

ప్రశ్న: *న్యాయాధిపతి ఎవరు?*
జవాబు: యేసు క్రీస్తు. పౌలు యిలా అన్నాడు, "సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు" (1 తిమోతి 4:1)

ప్రశ్న: *ఈ తీర్పుకున్న ఆధారమేమిటి?*
జవాబు: ఈ జవాబు రెండు విధాలు. ఈ తీర్పు దేనిమీద ఆధారపడివుందంటే, (1) యేసు యొక్క మాటలు (యోహాను 12:48) - యింకో విధంగా చెప్పాలంటే, లేఖనాలు మరియు (2) క్రియలు, అవి మంచివేగాని చెడ్డవేగాని, అవి తీర్పు తీర్చబడతాయి. బైబల్ బోధించే విధానం ప్రకారమే జరుగుతుంది. ఉదాహరణకు అక్కరలో వున్న వారికి సహాయం చేసావా లేదా అనే దాన్ని బట్టి మనకు తీర్పు తీర్చబడుతుంది (మత్తయి 25:31-46). మనం ఏమి నమ్ముచున్నామా, ఏమి వూహించుకున్నామా లేదా మనం యిప్పుడు ఏమి చెప్పకున్నామా అనే దానిమీద ఆధారపడలేదు కాని మనం ఏమి చేశాము అన్నదాని మీదే ఆధారపడియున్నది సుమా!

రక్షింపబడినవారంతా ఏదో ఫలాని పనులు చేయాలి, కాబట్టి చేశారు చేసినందువల్ల కాదు అంటే వారు చేసిన మంచి పనులకు నిత్య జీవంలో ఏదో కొంత భాగమే యివ్వబడిందని కాదు ఎవరైతే నమ్మకంగా దేవుని సేవచేసినవారికి అంటే దేవుని కృపమీద ఆధారపడి క్రీస్తు రక్షణతో వారి లోటుపాట్లు తీర్చుకోవాలనుకున్న వారికి రక్షణ భాగ్యమివ్వబడలేదు. పరలోకంలోవున్న పరిశుద్ధులను గురించి ప్రకటన గ్రంథంలో ఎలా వివరించబడిందంటే, "అందుకు నేను- అయ్యా, నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను - వీరు మహాశ్రమలనుండి వచ్చిన వారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొనిరి" (ప్రకటన 7:14). కేవలం కొన్ని మంచి పనులు చేసినంత మాత్రన ఎవరు కూడా రక్షించబడరు. కాని కేవలం దేవుని కృపవలన క్రీస్తు రక్తం ద్వారా మాత్రమే పరలోకానికి వెళ్ళగలరు సుమా!

## ఆ విధంగా తీర్పు తీర్చబడిన వారు పరలోకంలో ఘనపర్చబడతారు లేక నరకంలో శిక్షపొందుతారు[3]

తీర్పును గూర్చి వివరిస్తూ మేకలనుండి గొఱ్ఱెలను వేరుచేసిన దృశ్యాన్ని యేసు వివరించాడు (మత్తయి 25:32-46). రక్షించబడినవారు[4] ఆయన కుడివైపుంటారు, పరలోక సౌందర్యాలను ఆశీర్వాదాలను శాశ్వతంగా అనుభవిస్తారు:

- "జీవ కిరీటాన్ని" పొందుతారు (ప్రకటన 2:10),
- "నూతన ఆకాశాన్ని నూతన భూమిని" ఆనందిస్తారు,
- "నూతన యెరూషలేములో" భాగమై యుంటారు,
- "దేవుని సన్నిదిలో" జీవిస్తారు,
- "దేవుడే వారి నేత్రాలనుండి ప్రతి భాష్ప బిందువును తుడిచివేస్తారు," ఆ ఆనందం వారికి మిగులుతుంది,
- "దుఃఖమైనను, ఏడ్పయినను బాధయైనను వారికి కలుగదు."

అంతటితో మానవ బలహీనతలు దుర్భర జీవితం వునికిలో వున్న మానవ నైజం అంతటి "వెడలిపోతుంది" (ప్రకటన 21:1-4)!

దానికి భిన్నంగా, తప్పిపోయినవారి గురించి మరియు ఎడమవైపు వారి గురించి పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> ... ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే (2 థెస్సలొనీకయులకు 1:7-9).

తీర్పు దినము యొక్క సంభవాలను గూర్చి పేతురు యిలా వ్రాస్తున్నాడు, "ఆకాశమును భూమియు భక్తిహీనులు తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువచేయబడినవై" (2 పేతురు 3:7; ప్రకటన 20:15 చూడుము). నరకానికి పంపబడిన

వారికి ఆ శిక్ష ఎంత కాలం కొనసాగుతుంది. యేసు చెప్పినట్లు, "వారు *నిత్యశిక్షలోనికి* వెళ్లతారు" (మత్తయి 25:46; నొక్కి చెప్పింది నాది). ప్రకటన గ్రంథము యిలా చెబుతోంది అంటే నరకం లోవున్న వారి గురించి "వారి బాధసంబంధమైన పొగ *యుగయుగములు* లేచును" (ప్రకటన 14:11; నొక్కి చెప్పింది నాది)! పరలోకం ఎలా నిత్యమైనదో నరకం కూడ అంతే నిత్యమైనది సుమా! పరలోకాన్ని గురించిన ఒక ప్రత్యేకత ఏమంటే దాంట్లోని ఆనందం తిరిగిపోనిది, అదే మాదిరి నరకం దానిలోని బాధ శ్రమ దుఃఖము అంతరించనిది ఆగిపోనిది సుమా!

**ముగింపు**

1987 సం॥, టెనెస్సిలోని హెండర్ సనేమేలి లోని వానా లేన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో నేను ప్రసంగించిన తర్వాత సంఘమంతా బైటకు వచ్చాము అక్కడ ఒక పత్రికను మేము చూచాము అది "1988వ సం॥ సంఘం ఎందుకు ఎత్తబడుతుందో అన్న దానికి 88 కారణాలు" ఆ పత్రిక ప్రతి ఒక్క కారుమీద అతికించబడియున్నది. క్రీస్తు 1988లో తిరిగివస్తున్నాడని ఆ పత్రిక రచయిత ప్రవచిస్తున్నాడా అనిపిస్తుంది. జీవిస్తున్న పరిశుద్ధలు ఎత్తబడతారని (మధ్య ఆకాశనికి ఎత్తబడతారని) ఆ తర్వాత మహాశ్రమల కాలం ప్రారంభమవుతుంది, ఆ తర్వాత అర్మగెద్దోను యుద్ధం సంభవిస్తుంది. క్రీస్తు వేయ్యేండ్ల పరిపాలన ఈ భూమి మీద తన రాజ్యం స్థాపిస్తాడు. ఆ తర్వాత వారం నేను మరొక ప్రసంగం చేశాను. 1988 రానే వచ్చింది పోనేపొయింది కాని క్రీస్తు రాలేదు సుమా! ఈ పత్రిక వ్రాసిన వాడు తప్పు వ్రాసినట్లేగదా! యిదే విధంగా అబద్ధ ప్రవక్తలు కూడ ఏదేదో చెబుతారు.

యేసు యొక్క రెండవ రాకడ గురించి ఎన్నెన్నో తప్పుడు అంచనాలు, ప్రవచనాలు బోధింపబడుతున్నాయి, తప్పుడు నమ్మకాలను కల్గిస్తున్నాయి, మనల్ని మధ్యలో పెడుతున్నాయి. మరి యింతవరకు క్రీస్తు రాలేదు సుమా! బహుశా మన జివిత కాలంలో రాడు కూడ (2 పేతురు 3:3–10 చూడుము). అందుచేత అంత్యకాలంలో సంభవించే ఒక సత్యాన్ని మాత్ర మనం మర్చిపో కూడదు, *క్రీస్తు ఏ ఘడియలోనైనా రావచ్చు సుమా!* ఈ సత్యాన్ని మనం గనుక మన మనస్సుల్లో భద్రపరచుకోనట్లయితే మనం పౌలు చెప్పినట్లుంటుంది. మన పరిస్థితి అతడు 1 థెస్సలొనీకయులకు 5:3లో యిలా చెప్పినాడు: "లోకులు 'నెమ్మదిగా' ఉన్నది, భయమేమియులేదని చెప్పుకొనుచుండగా, గర్భిణిస్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి ఆకస్మికముగా నాశనము తటస్థించును గనుక వారెంత మాత్రమును తప్పించుకొనలేరు"! "సహోదరులారా, ఆ దినము దొంగవలె మీమీదికి వచ్చుటకు 'మీరు చీకటిలో ఉన్నవారు' కారు" (1 థెస్సలొనీకయులకు 5:4). అందుచేత యేసును వెంబడించడానికి ఆయన ఆజ్ఞకు శిరసావహించడానికి సంసిద్ధులముగా వుందాము. ఎందుకంటే, "మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి" (మత్తయి 24:44), మనమెల్లప్పుడు సంసిద్ధులముగా వుండాలి. నూతన క్రైస్తవులకు

అంత్యకాల సంభవాలను గురించి మనం కలిగియుండవలసిన సంగతులివి: ఆయన తిరిగి వస్తాడు సుమా! మృతులు లేస్తారు. ఈ లోకం గతించిపోతుంది. మనకు తీర్పు తీర్చ బడుతుంది. ప్రతి ఒకరు అటు పరలోకంలో గాని లేదా నరకంలో గాని నిత్యంగా గడుపుతాం. ఈ విషయాలన్నింటిని మీరు నమ్ముచున్నారా? అలా అయితే వాటన్నింటిని నమ్ముచున్నా

మన్నట్లుగా మనం జీవించాలి సుమా!

---

సూచనలు

[1]కడవరి సంగతుల (అంత్య కాలం) అధ్యాయనం కొరకు "eschatology" అంటే "కడవరి" అని అర్థమిచ్చు గ్రీకు పదం *eschatos,* నుండి తీయబడింది. [2]ఈ విధంగా ముగించడం అనేది అంత ఆశ్చర్యంగా వుండక పోవచ్చు ఎందుకంటే ప్రకటన గ్రంథమంతా అన్ని చిహ్నాలు, గురుతులుతో కూడుకొని యున్నది కాబట్టి. [3]శిక్షణ సమయం మధ్యస్తంగా కొంత కాలం నిలుస్తుందన్న వాస్తవాన్నిది వమ్ముచేస్తుంది (పర్గేటరీ) అంటే అతడు గాని, ఆమె గాని పరలోకానికి వెళ్ళక ముందు ఈ లోకంలో గడిపే సమయం గురించి (తిరిగి అవతార మెత్తుట). [4]ఈ క్రీస్తు రెండవ రాకడ, ఆ తర్వాత జరిగే తీర్పు కొంతమందికి రక్షణ. బైబిలు యిలా చెబుతోంది, "ఆలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపమును భరించుటకు ఒక్క సారే అర్పింపబడి … తన కొరకు కనిపెట్టు కొని యుండు వారి రక్షణ నిమిత్తము … రెండవ సారి ప్రత్యక్షమగును" (హెబ్రీయులకు 9:28).